

## పుస్తకం.. వ్యక్తిత్వాన్ని మారుస్తుంది

(5వ పేజీ తరువాయి)

పుస్తకమే అని, మనిషిని మహనీయునిగా తీర్చిదిద్దగలిగేది పుస్తక పఠనమే అని నొక్కిచెప్పారు. పల్లెల్లో చైతన్యం తీసుకురావాలి అనే సంకల్పంతో, తాను ఇంటినే గ్రంథాలయంగా మార్చడంతో పాటు పన్నెండు గ్రంథాలయాల స్థాపనకు తోడ్పాటు అందించినట్లు తెలిపారు. రెండు లక్షల పుస్తకాలతో కొలువుదీరిన తన గ్రంథాలయానికి నిత్యం సుదూర ప్రాంతాల నుంచి పరిశోధక విద్యార్థులు వస్తుంటారని వివరించారు. వారిలో 11 మంది పీహెచ్‌డీ డాక్టరేట్లు పొందారని తెలిపారు. గద్దర్, రవ్వా శ్రీహరిలతో తనకున్న అనుబంధాన్ని కూరెళ్ల గుర్తుచేశారు. ఆచార్య రవ్వా శ్రీహరి సాహిత్య, సాంస్కృతిక వేదికను ప్రారంభించిన ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ పుస్తకపఠనం సంస్కృతిగా మారాలని ఆకాంక్షించారు. అనేక పుస్తకాలు ఒకచోట లభ్యం అవ్వడంతో పాటు పుస్తకాభిమానులంతా కలుసుకోడానికి ఇదొక మంచి వేదిక అని అన్నారు. కొందరు వ్యక్తిగత చొరవతో గ్రామాల్లో గ్రంథాలయాలు నెలకొల్పి, తద్వారా పుస్తక పఠనాన్ని ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. ప్రభుత్వ గ్రంథాలయాల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలిపారు. గ్రంథాలయాల్లో 30 ఏళ్లుగా నియామకాలు లేవని, పదేళ్లుగా పుస్తకాల కొనుగోళ్లు ఆగిపోయాయని విచారం వ్యక్తంచేశారు. కొత్త ప్రభుత్వం గ్రంథాలయాలను పటిష్ఠ పరచాలని కె. శ్రీనివాస్ కోరారు. సభాధ్యక్షత వహించిన బుక్ ఫెయిర్ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలోనూ పుస్తక పాఠకులు తగ్గడంలేదనడానికి కోల్‌కతా బుక్ ఫెయిర్‌కు లభించిన ఆదరణ నిదర్శనం అన్నారు. గద్దర్ పేరుతో జానపద విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బుక్ ఫెయిర్ వేదికగా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. గద్దర్ కుమార్తె వెన్నెల మాట్లాడుతూ ఆపరేషన్ థియేటర్‌కు వెళ్లే ముందు కూడా గద్దర్ పుస్తకం చదివారని తెలిపారు. ఎన్ని పనులున్నా, రోజుకు ఒక గంటైనా పుస్తక పఠనానికి కేటాయించే వారని, ఆయన్ను చూసి తమ కుటుంబ సభ్యులు పుస్తక పఠనాన్ని అలవర్చుకున్నట్లు వెన్నెల తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆర్. శ్రీనివాస్, వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్ రెడ్డి, సుధా భాస్కర్, కవి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉచితం సముచితం కాదంటూ..

పుస్తక మహోత్సవాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ అమర వీరుల స్మారక స్తూపంతో పాటు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, గద్దర్ ఫౌండేషన్, నవ తెలంగాణ, తెలుగు వికీపీడియా, అక్షరయాన్ స్టాళ్లను ఆవిష్కరించారు. ఏడాదికి ఒకసారి కాదు, రెండు సార్లు పుస్తక ప్రదర్శన నిర్వహించడానికి తమ ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. బుక్ ఫెయిర్ నిర్వాహకులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ప్రచురణలను ఆ శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మంత్రికి బహూకరిస్తుండగా, పుస్తకాలు ఉచితంగా తీసుకోవడం సముచితం కాదంటూ వెల చెల్లించారు. మరొక స్టాల్‌లోనూ అలిశెట్టి ప్రభాకర్ కవిత్వం, గోల్కొండ చరిత్ర, గద్దర్ సాహిత్యాన్ని మంత్రి కొనుగోలు చేశారు.

### బుక్‌ఫెయిర్‌లో నేటి కార్యక్రమాలు

- **మధ్యాహ్నం 2గంటలకు :** బాల వికాస్ కార్యక్రమాల ప్రారంభం
- **సాయంత్రం 5.30 గంటలకు :** పాలపిట్ట బుక్స్ ఆధ్వర్యంలో గులాబీల మల్లారెడ్డి రచనల ఆవిష్కరణ
- **సాయంత్రం- 6 గంటలకు :** గద్దరన్న యాదిలో
- 8 గంటలకు జానపద కళారూపాల ప్రదర్శన

### బుక్ ఫెయిర్ సందర్శన వేళలు

- మధ్యాహ్నం 1 నుంచి రాత్రి 9 గంటల వరకు

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

- లెల్లె సురేష్ దర్శకత్వంలో గద్దర్ జీవితం ఆధారంగా స్వప్నమైన నిజం నృత్య రూపకాన్ని చిందు ఆర్గనైజేషన్ కళాకారిణిలు ప్రదర్శించారు.
- భూపతి వెంకటేశ్వర్లు దర్శకత్వంలో 'మన చరిత్ర' నాటకాన్ని ముషీరాబాద్‌కు చెందిన చిన్నారులు ప్రదర్శించారు. తమదైన అభినయంతో చిన్నారులు సభికులను ఆకట్టుకున్నారు. ప్రదర్శన

## అటకెక్కిన మనబడి.. మనబస్తీ

- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- పట్టించుకోని విద్యాశాఖాధికారులు



నాట్కో పాఠశాలల్లో శిథిలమైన మూత్రశాలలు

బోరబండ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మనఊరు- మనబడి కార్యక్రమం ద్వారా 2022-23 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి విద్యాశాఖధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి టెండర్లు ఆహ్వానించారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఆయా పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, కరెంటు పనులు, ఇతర చిన్నచిన్న మరమ్మతు పనులు మొదలుపెట్టాలని ఆదేశాలిచ్చారు. కాంట్రాక్టర్లు ఆయా స్కూళ్లలో పనులు ప్రారంభించారు. కొంతమంది మధ్యలోనే వదిలేశారు. మరికొంత మంది పనులు పూర్తి చేశారు. కానీ పనులు పూర్తి చేసినా వారికి బిల్లు రాకపోవడంతో మూత్రశాలలు, మరుగుదొడ్లకు తాళాలు వేసుకుని వెళ్లిపోయారు. దీంతో అవి విద్యార్థులు ఉపయోగించుకోలేక పోతున్నారు. ఒక్కో పాఠశాలలో వేర్వేరు సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యలను దృష్టిలో పెట్టుకుని మరుగుదొడ్లు, మూత్రశాలలు వినియోగంలోకి తేవాలని విద్యార్థులు కోరుతున్నారు.

### మూత్రశాలలు, తాగునీటి సమస్య

ఖైరతాబాద్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల్లో ప్రాథమిక అవసరాలైన మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, కరెంట్ సమస్యలను ప్రధానంగా గుర్తించారు. వీటితో పాటు తరగతి గదుల మరమ్మతులు పనులకు శ్రీకారం చుట్టారు. శ్రీరాంనగర్, జవహర్ నగర్, అమీర్‌పేట-1, యూసుఫ్‌గూడ, నాట్కో ప్రభుత్వ పాఠశాల్లో మూత్రశాలలు, నిరంతర నీటి సరఫరా పైప్ లైన్ పనులు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. శుద్ధజలం ట్యాంకర్ పనులు ప్రారంభంలోనే నిలచిపోయాయి. కొన్ని చోట్ల ఈ పనులు ప్రారంభమే కాలేదు. కరెంట్ పనులు కొన్ని స్కూళ్లలో పూర్తి అయినప్పటికీ ఇంకా వినియోగంలోకి రాలేదు. మరికొన్ని స్కూళ్లలో మేజర్, మైనర్ మరమ్మతుల పనులు నత్తనడకన సాగుతున్నాయి.

### బాత్‌రూంలు సరిపోవడం లేదు



స్కూల్‌లో విద్యార్థులం ఎక్కువగా ఉన్నాం. బాత్ రూంలు తక్కువ ఉన్నాయి. ఉన్న వాటిలో నీరు సక్రమంగా రాదు. మూత్రశాలల్లో నీటి కొరత వల్ల దుర్వాసన వెలువడుతోంది. అక్కడికి వెళితే వాంతులు వస్తున్నాయి.

\- బి.సందీప్, తొమ్మిదో తరగతి

### తరగతి గదుల మధ్యలో చెడు వాసన



గ్రౌండ్ ఫ్లోర్ నుంచి పైకి వెళ్లే మెట్ల వద్ద ఉన్న మూత్రశాలలు శిథిలం అయ్యాయి. ఆ వ్యర్థాలను తొలగించకుండా అలానే వదిలేశారు. దీంతో దుర్వాసన వస్తోంది. పై తరగతులకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నాము. త్వరగా మూత్రశాలల పనులు పూర్తి చేసి వినియోగంలోకి తెవాలి.

\- జీవన్‌కుమార్, తొమిదో తరగతి

## నిమ్స్ పారామెడికల్ ఎంప్లాయీస్ కమిటీ సమావేశం

సనత్‌నగర్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ పారామెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నిమ్స్ ప్రధాన కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించినట్లు ప్రెసిడెంట్ జి.శాంతకుమారి తెలిపారు. రెండేళ్ల వ్యవధి ఉన్న సభ్యుల ఎన్నిక మార్చి 2న నిర్వహించనున్నట్లు సమావేశలో తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ఆదాయం, వ్యయాలపై నివేదిక సమర్పించారు. అంతేకాకుండా కాంట్రాక్ట్ ఉద్యోగాల్లో రిజర్వేషన్, కొత్త సభ్యుల ఎన్నిక, నియామకం, సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సభ్యులతో చర్చించామన్నారు. సమావేశంలో జాయింట్ సెక్రటరీలు బి శేఖర్, విజయలక్ష్మి, నిర్మల జ్యోతి తోపాటు ఆర్గనైజింగ్ సెక్రటరీలు, సభ్యులు పాల్గొన్నారు.


కరపత్రాలు పంపిణీ చేస్తున్న సురేష్‌గౌడ్ తదితరులు

## కేంద్ర పథకాలపై ఇంటింటికీ ప్రచారం

బోరబండ, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ పథకాలను డివిజన్‌లోని ప్రతి ఇంటికీ అందేలా చేస్తామని బీజేపీ సీనియర్ నాయకులు బి.సురేష్‌గౌడ్, దర్శనం నాగేశ్వరరావులు అన్నారు. బోరబండలో శుక్రవారం బూత్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## కుస్తీలో పూజ నిత్లేకర్‌కు బంగారు పతకం


బంగారు పతకంతో పూజ నిత్లేకర్

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్-15 రెజ్లింగ్ పోటీల్లో ఎర్రగడ్డ బి శంకర్‌లాల్‌నగర్‌కు చెందిన పూజ నిత్లేకర్ బంగారు పతకం సాధించింది. ఈ సందర్భాన్ని శుక్రవారం పలువురు స్థానికులు ఆమెను అభినందించారు. ఈ పోటీల్లో తెలంగాణలోని తొమ్మిది జిల్లాల నుంచి 9 మంది పోటీపడ్డారు. అందులో పూజ నిత్లేకర్ ప్రథమ స్థానం దక్కించుకొని బంగారు పతకం సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా కోచ్, తండ్రి చంద్రకాంత్ నిత్లేకర్ మాట్లాడుతూ..ఈనెల 28వ తేదీన పంజాబ్‌లోని పటియాలాలో నిర్వహించనున్న నేషనల్ చాంపియన్‌షిప్ రెజ్లింగ్ పోటీలకు పూజ ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.


గవర్నర్‌కు వినతిపత్రం ఇస్తున్న రామునాయక్

## 'పురపాలక సంఘాల్లో సమస్యలను పరిష్కరించాలి'

పంజాగుట్ట, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పురపాలక సంఘాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర పురపాలక కౌన్సిల్ ఫోరం చైర్మన్ భూక్యా రామునాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీలలో ప్రతీవార్డు అభివృద్ధి కోసం ఏడాదికి 50 లక్షల రూపాయల ప్రత్యేక నిధులను కేటాయించాలని, ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా నిలిచిపోయిన నిధులు ప్రతి సంవత్సరం విడుదల చేయాలని, నూతన విశ్రాంతి భవనాన్ని నిర్మించాలని, మహిళ కౌన్సిల్ సభ్యులు వార్డులో పర్యటించడానికి ద్విచక్రవాహనాన్ని ఇవ్వాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, మున్సిపాలిటీల చైర్మన్‌లకు నెలకు లక్ష రూపాయలు, డిప్యూటీ మేయర్, వైస్‌చైర్మన్‌లకు 75 వేలు, మున్సిపల్ కార్పొరేటర్లకు, కౌన్సిలర్లకు నెలకు 25 వేల రూపాయలను గౌరవ వేతనంగా ఇవ్వాలని కోరారు. కౌన్సిల్ సభ్యులకు నెలకు పది వేల శాశ్వత పింఛను ఇవ్వాలని, కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందించాలని విన్నవించారు.

## 'వియ్యంకులతో ప్రాణభయం'


బంజారాహిల్స్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): 'వియ్యంకుడు, వియ్యంకురాలితో నాకు ప్రాణభయం ఉంది' అని ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలం సీతారాంపురం (కొండవనమాల) గ్రామానికి చెందిన బండి జనార్ధన్, బండి వాణి ఆరోపించారు. రాజకీయ, అధికార బలాన్ని ఉపయోగించి వారు తరుచూ బెదిరింపులకు దిగుతూ వేధిస్తున్నారన్నారు. జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆస్ట్రేలియాలో నివసించే తమ కుమారుడు బండి రవితేజకు 2018లో ఖమ్మం జిల్లాకు చెందిన కొనకంచి బిందుతో వివాహమైందన్నారు. పెళ్లైన తరువాత ఆస్ట్రేలియాకు వెళ్లిన రవితేజ, బిందు 2019లో ఖమ్మంకు తిరిగొచ్చి దాదాపు అయిదారు నెలలపాటు ఇక్కడే ఉన్నారన్నారు. అనంతరం ఉద్యోగరీత్యా తిరిగి ఇద్దరూ లండన్ కు వెళ్లారు. కాగా 2021లో లండన్ నుంచి ఖమ్మంకు ఒంటరిగా తిరిగొచ్చిన బిందు తన భర్త, అత్తమామ, ఆడపడుచులు వేధిస్తున్నారంటూ ఖమ్మం మహిళా ఠాణాలో ఫిర్యాదు చేసిందన్నారు. ఆమె తల్లి సరళ మాజీ కార్పొరేటర్ కావడంతో ఆమె బెదిరింపులకు దిగారన్నారు. బిందు 2023 అక్టోబర్‌లో కేన్సర్ కారణంగా మృతి చెందిందని తెలిపారు. ఇప్పుడు పెళ్లి, ఇతర ఖర్చుల పేరుతో రూ. 2 కోట్లు డిమాండ్ చేస్తూ నిత్యం బిందు తల్లిదండ్రులు వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. దీంతో తాము హైకోర్టును ఆశ్రయించడంతో ఈ వ్యవహారంలో పోలీసులు కలుగజేసుకోవద్దని ఆదేశాలిచ్చిందని తెలిపారు. అయితే సరళ, ఆమె భర్త నుంచి అధికారులతో ఇంకా వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ఉచిత బస్సు పథకంతో నష్టపోతున్న ఆటోవాలాలు


ప్లకార్డుతో నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఉచిత బస్సు పథకంతో ఆటోవాలాలు ఆర్థికంగా నష్టపోతున్నారని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ ఆరోపించారు. పార్టీ పిలుపు మేరకు ఆటోవాలాలకు మద్దతుగా శుక్రవారం ఆయన జూబ్లీహిల్స్ క్యాంపు కార్యాలయం నుంచి ప్లకార్డులతో నిరసన ప్రదర్శన చేస్తూ ఆటోలో ఎమ్మెల్యే క్వార్టర్స్ వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత బస్సు పథకంతో నష్టపోతున్న ఆటోవాలాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రతీ నెల 10 వేల రూపాయల సాయం అందచేయాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు పథకం వల్ల ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్‌లకు పదిలక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు.

## ఎల్లమ్మను దర్శించుకున్న రవిశేఖర్ రెడ్డి


ఎల్లమ్మను దర్శించుకుంటున్న రవిశేఖర్ రెడ్డి

అమీర్‌పేట, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): చొల్లంగి అమావాస్యను పురస్కరించుకుని వినియోగదారుల ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ రవిశేఖర్‌రెడ్డికి పుష్పగుచ్ఛంతో పాటు శేషవస్త్రం బహూకరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## పీవీకి భారతరత్న.. మురిసిన సాహితీలోకం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): భారతరత్నకు ఎంపికైన పాములపర్తి వెంకట నరసింహారావుకు హైదరాబాద్‌తో ప్రత్యేక అనుబంధం ఉంది. ఉమ్మడి కరీంనగర్‌లోని వంగర గ్రామంలో పుట్టిన ఆయన వృత్తి, రాజకీయ వ్యవహారాల నేపథ్యంలో నగరంలో చాలాకాలం నివసించారు. దేశ అత్యున్నత పురస్కారం వరించిన వేళ భాగ్యనగరంలో ఆయన జ్ఞాపకాలు స్మరించుకుంటే.. తొలినాళ్లలో పీవీ నరసింహారావు ప్రముఖ న్యాయవాది బూర్గుల రామకృష్ణారావు (తర్వాత హైదరాబాద్ ముఖ్యమంత్రి) వద్ద కొంతకాలం జూనియర్‌గా ప్రాక్టీసు చేశారు. 1940-50 మధ్యకాలంలో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్, భారతీయ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలు సుల్తాన్‌బజార్‌లో ఉండేవి. అప్పట్లో రాజకీయ సమావేశాలకు ఆ ప్రాంతమే అడ్డా. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పీవీ స్వామి రామానంద తీర్థ అనుయాయిగా తనవంతు పాత్ర పోషించారు. గురువు పేరుతో బేగంపేటలో ట్రస్టును నెలకొల్పారు. తద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక విద్య లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

నారాయణగూడలోని ప్రముఖ సాహితీ పరిశోధకుడు పల్లా దుర్గయ్య (ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎం.ఏ. తెలుగు పట్టా పొందిన తొలివ్యక్తి) ఇంటి ఆవరణం సాహితీ సమావేశాలకు కేరాఫ్. ఆ ఇంటి చుట్టుపక్క గదుల్లో ప్రముఖ సాహితీ దిగ్గజాలు బిరుదురాజు రామరాజు, దాశరథి కృష్ణమాచార్య తదితరులు అద్దెకుండేవారు. అక్కడే వారంతా కలిసి వారానికొకసారి సాహితీ సమావేశాలు నిర్వహించేవారు. ఆ చర్చలకు వట్టికోట, సినారె, కాళోజీతోపాటు పీవీ నరసింహారావు తరచుగా హాజరయ్యేవారని పలు రచనల ద్వారా తెలుస్తోంది.

### భాషా నిలయంలో..

ప్రజాకవి కాళోజీతో పీవీ నరసింహారావుకు స్నేహబంధం ప్రత్యేకమైంది. శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం వేదికగా ఆనాటి రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్న పీవీ.. కాళోజీ షష్టిపూర్తి మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై, కార్యక్రమాన్ని నిర్వహించిన తీరే ఇరువురి మైత్రీబంధానికి ఉదాహరణ. ఆయన దేశానికి నేతైనా తన చిన్ననాటి మిత్రుడు కాళోజీ చేత మాత్రం 'ఏరా' అని పిలిపించుకోగలిగిన గొప్ప స్నేహితుడు పీవీ అని "మన భారత ప్రధాని" రచన ద్వారా అవగతమవుతోంది.

## అతిగా మద్యం తాగి.. బీటెక్ విద్యార్థి మృతి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మద్యం అతిగా తాగి అనారోగ్యం కారణంగా వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన హర్షిత్‌రాజ్ తివారి మల్లారెడ్డి కాలేజీలో 4వ సంవత్సరం బీటెక్ చదువుతూ కాలేజీ హాస్టల్‌లో ఉంటున్నాడు. అయితే ఈనెల 6వ తేదీ 1.30 గంటల సమయంలో జార్ఖండ్ నుంచి పీయూష్‌కుమార్ చౌబే తన వృత్తిపరమైన ట్రైనింగ్ కోసం కోల్‌కతా నుంచి నగరానికి వచ్చాడు. జూబ్లీహిల్స్ మెట్రోస్టేషన్ వద్ద అర్బనే స్టేలాడ్జిలో 203 రూంలో దిగాడు. ఇద్దరు బంధువులు కావటంతో రాత్రి ఫుల్‌గా మద్యం తాగారు. అయితే తెల్లవారిన తరువాత హర్షిత్‌రాజ్ వాంతులు చేసుకుని ఇబ్బందిగా ఉందని చెప్పాడు. దీంతో టిఫిన్ తిన్న తరువాత రెస్ట్ తీసుకోమని చెప్పి పీయూష్ ట్రైనింగ్‌కు వెళ్లాడు. అయితే మధ్యలో మందులు, కొబ్బరినీళ్లు కావాలని హర్షిత్‌రాజ్ ఫోన్ చేయగా అవి ఇచ్చి మళ్లీ ట్రైనింగ్ కోసం వెళ్లాడు. కాగా 7.30 గంటలకు పీయూష్ రూమ్‌కు వచ్చాడు. 8 గంటల సమయంలో బాత్‌రూమ్‌కు వెళ్లిన హర్షిత్‌రాజ్ అకస్మాత్తుగా పడిపోయాడు. దీంతో 108లో ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అయితే అప్పటికే హర్షిత్‌రాజ్ మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## డ్రగ్స్ విక్రేత, నలుగురు యువకుల అరెస్ట్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తితో పాటు కొనుగోలు చేస్తున్న నలుగురు యువకులను బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ పుప్పాల వీధికి చెందిన రామ్ ప్రణయ్‌కుమార్(29) బంజారాహిల్స్ రోడ్‌నెం:10 సింగాడికుంట ప్రాంతంలో నివాసం ఉంటూ టోలీచౌకిలో డీసీఎం డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే ఆరు నెలల క్రితం రాజమండ్రికి వెళ్లిన ప్రణయ్‌కుమార్‌కు అక్కడ కేశవ్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. మత్తును కలిగించే హాష్ ఆయిల్ అమ్మితే ఆదాయం బాగా ఉంటుందని తెలపటంతో అప్పటి నుంచి రాజమండ్రి నుంచి హ్యాష్ ఆయిల్ తీసుకొచ్చి నగరంలో విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న బంజారాహిల్స్ పోలీసులు నిఘా వేసి హాష్ ఆయిల్ విక్రయిస్తున్న నలుగురు యువకులకు అదుపులోకి తీసుకుని విచారించారు. అతని వద్ద నుంచి 5 ఎంఎల్ హ్యాష్ ఆయిల్ బాటిల్స్ 35 స్వాధీనం చేసుకున్నారు. అదనపు ఆదాయం వస్తుందని ఈ పని చేస్తున్నానని, ప్రతిరోజూ కావాలని అడిగే వారికి అందిస్తున్నానని తెలిపాడు. అయితే ప్రణయ్ వద్ద ఆయిల్ కొనుగోలు చేస్తున్న నాయిని సందేష్‌రెడ్డి, జె.బి ప్రజ్వాల్, నానావత్ మహేందర్, తెల్లా సంతోష్‌లను కూడా పోలీసులు అరెస్టు చేసి విచారిస్తున్నారు.

## కక్షతో హత్య..

(5వ పేజీ తరువాయి)

అతడి స్నేహితుడు వినోద్‌కుమార్ వస్తుంటారు. ఆ మహిళ కుమార్తెతో వినోద్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. రామన్న కూడా ఆమెపై మనసు పడ్డాడు. ఈ విషయం వినోద్‌కు తెలిసింది. రామన్న తీరుపై వినోద్ నొచ్చుకుని విషయాన్ని మణికంఠకు చెప్పాడు. ఇదే అదునుగా ఇద్దరూ కలిసి రామన్న చంపాలనుకున్నారు. రౌడీషీటర్ కైసర్‌తో హత్యకు ఒప్పందం కుదుర్చుకున్నారు. పథకం ప్రకారం.. మహిళ కుమార్తెతో రామన్నకు ఫోన్ చేయించి లక్ష్మీనర్సింహనగర్‌కు పిలిపించారు. అక్కడకు మణికంఠ, వినోద్ తదితరులు వచ్చి కత్తులతో రామన్నపై దాడి చేశారు. అతడి మర్మాంగాలను కోసి దారుణంగా హత్య చేశారు. స్నేహితుడైన ఫిరోజ్‌కు వినోద్ వీడియో కాల్‌లో చూపించాడు. అనంతరం కార్లలో పారిపోయారు. ఓ బార్ వద్ద పార్టీ చేసుకున్నారు. బాణాసంచా కాల్చారు. హత్య గురించి సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు తగిన ఆధారాలతో మణికంఠ, వినోద్, కైసర్, అతడి కావలి శివకుమార్, కప్పల నిఖిల్, తున్న కుమార్‌తోపాటు మహిళ, ఆమె కుమార్తెను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## 6 నుంచి 11 వరకు కీసర బ్రహ్మోత్సవాలు

కీసర, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి సందర్భంగా మార్చి 6 నుంచి 11 వరకు కీసరగుట్టలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ గౌతమ్ చెప్పారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో కలెక్టర్ బ్రహోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. ఉత్సవాలకు వచ్చే సామాన్య భక్తులకు పెద్దపీట వేసి, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు.

## నేడు శ్రీకృష్ణకథ నాట్య ప్రదర్శన

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ప్రఖ్యాత కర్ణాటిక్ సంగీత విద్వాంసురాలు (గాయని), వర్ధమాన కూచిపూడి నృత్యకారిణి అవనిరెడ్డి విశావరం, సీనియర్ కూచిపూడి నృత్యకారిణి, నాట్యగురువు అభా నక్బోడ్ ఆధ్వర్యంలో శనివారం శ్రీకృష్ణకథ నాట్య ప్రదర్శన జరుగనుంది. నగరంలోని లోటస్ పాండ్ రావినారాయణరెడ్డి మెమోరియల్ ఆడిటోరియంలో సాయంత్రం 7 గంటల నుంచి 8.30 గంటల వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. శ్రీకృష్ణుడి మనోహరమైన కథకు ఈ విద్వాంసుల కళతో జీవం పోస్తారని తెలిపారు. నాట్య ప్రదర్శనను తిలకించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## వేడుకగా గ్రాండ్ గాలా కార్నివాల్


కార్నివాల్‌లో సందడి చేస్తున్న యువత

బంజారాహిల్స్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్‌లో జరిగిన గ్రాండ్ గాలా కార్నివాల్ శుక్రవారం ఘనంగా జరిగింది. పెద్దఎత్తున యువత పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన లైవ్ బ్యాండ్ మ్యూజిక్ యువతను ఉర్రూతలూగించింది. ఈ గ్రాండ్ గాలా కార్నివాల్‌లో చిన్నా, పెద్ద అంతా కలిసి వింటేజ్ పాటలకు స్టెప్పులేశారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ఏర్పాటు చేసిన ఫుడ్‌స్టాల్స్, పలు క్రీడల్లో నగరవాసులు పాల్గొన్నారు. అనేక రకాల జ్యువెలరీ, ఫ్యాషన్ యాక్ససరీస్ షాపింగ్‌తో కార్యక్రమం సందడిగా సాగింది.

## భార్య, బావమరుదులు కొట్టారని..

బంజారాహిల్స్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): బావమరుదులు భార్య కలిసి తనపై దాడి చేశారని బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఓ వ్యక్తి ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బంజారాహిల్స్ రోడ్‌నెం:13 అంబేడ్కర్‌నగర్‌లో గుండప్ప తన కుటుంబంతో నాలుగేళ్లుగా నివాసం ఉంటూ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. వీరి ఇంటికి దగ్గరలో అతడి బావమర్దులు గోవింద్, బాలాజీ నివసిస్తున్నారు. అయితే ఇటీవల కొంత కాలం నుంచి ఇంటి నుంచి తనను వెళ్లిపొమ్మని భార్య గొడవ చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈనెల 7వ తేదీ సాయంత్రం భార్య లక్ష్మి, బావమరుదులు గోవింద్, బాలాజీలు కర్రతో కొట్టారని, భార్య లక్ష్మి అట్లకాడ కాల్చి వాతలు పెట్టిందని ఆ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులకు కేసు నమోదు చేసుకున్నారు.

## అభయహస్తం దరఖాస్తుల విచారణ ప్రారంభం


దరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులతో కార్పొరేటర్ విజయారెడ్డి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): అభయహస్తం దరఖాస్తుల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న గృహజ్యోతి పథకం (200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు), 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రారంభమయింది. గృహజ్యోతి పథకం కోసం విద్యుత్ శాఖ పలు ప్రాంతాల్లోని కమ్యూనిటీ హాళ్లలో వెరిఫికేషన్ జరుగుతుండగా ఇప్పటికే వినియోగదారులకు ఫోన్లకు సంస్థ తరపున ఎస్ఎంఎస్‌లు వచ్చాయి. సబ్సిడీ గ్యాస్ పథకం దరఖాస్తులు సరిచేసేందుకు జీహెచ్ఎంసీ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి విచారిస్తున్నారు. ఖైరతాబాద్ సర్కిల్‌లో దాదాపు 3,900 దరఖాస్తుల్లో పూర్తి వివరాలు వెల్లడించలేదని గుర్తించగా జూబ్లీహిల్స్ సర్కిల్‌లో దాదాపు 5 వేల దరఖాస్తుల్లో సరైన వివరాలు వెల్లడించలేదని గుర్తించారు.

- గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్లలోపు వినియోగించే వారికి ఉచిత కరెంటు బిల్లు ఇచ్చే పథకం కోసం ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సిబ్బంది కేంద్రాలను ఏర్పాటు చేశారు. వారికి ఆధార్‌కార్డు, ఆహార భద్రతా కార్డు, ప్రజాపాలన దరఖాస్తు నెంబరు ధృవీకరణ, విద్యుత్ మీటర్ సర్వీస్, ఫోన్ నెంబర్ ఇస్తే అధికారులు విచారించి అర్హులను గుర్తిస్తారు.
- పంజాగుట్ట: ఎర్రమంజిల్ రామకృష్ణనగర్ కమ్యూనిటీ హాలులో గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచితంగా విద్యుత్ అందించడానికి అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి సందర్శించారు.


కృష్ణానగర్‌లో ఉచిత విద్యుత్ గృహజ్యోతి పథకానికి తెల్లరేషన్ కార్డుదారుల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్న విద్యుత్ శాఖ డీఈ నరేందర్‌రెడ్డి, ఏఈ ప్రవీణ్‌కుమార్.

\- యూసుఫ్‌గూడ, ఆంధ్రజ్యోతి

## పల్లవి కాలేజీకి స్వయంప్రతిపత్తి హోదా



స్వయంప్రతిపత్తి హోదా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డా.మల్కా నవీన్‌కుమార్

పంజాగుట్ట, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): నగర శివారు నాగోల్ కుంట్లూరులోని పల్లవి ఇంజినీరింగ్ కాలేజీకి 2024-25 విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) స్వయంప్రతిపత్తి హోదా ఇచ్చిందని పల్లవి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మల్కా నవీన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంబీ రాజు, ప్లేస్‌మెంట్స్ విభాగం డైరెక్టర్ సుమేధా రమేష్‌లతో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు. 30 ఏళ్లుగా విద్యారంగంలో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. స్వయంప్రతిపత్తి హోదా రావడం సంతోషంగా ఉందన్నారు. సమావేశంలో డాక్టర్ స్రవంతి, డాక్టర్ సాయిహరీష్, వెంకటరమణ స్వామి, పాల్గొన్నారు.

- మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి పల్లవి విద్యాసంస్థల చైర్మన్ మల్కా కొమరయ్య సిద్ధంగా ఉన్నారని, ఆయనకే సీటు వస్తుందని డాక్టర్ మల్కా నవీన్‌కుమార్ అన్నారు. ఎంపీ సీటును గెలిచి ప్రధాని మోదీకి బహుమతిగా ఇస్తామన్నారు. ప్రధాని చేస్తున్న అభివృద్ధి, తమ సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలే తమను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.



## పుస్తకం.. వ్యక్తిత్వాన్ని మారుస్తుంది

(5వ పేజీ తరువాయి)

పుస్తకమే అని, మనిషిని మహనీయునిగా తీర్చిదిద్దగలిగేది పుస్తక పఠనమే అని నొక్కిచెప్పారు. పల్లెల్లో చైతన్యం తీసుకురావాలి అనే సంకల్పంతో, తాను ఇంటినే గ్రంథాలయంగా మార్చడంతో పాటు పన్నెండు గ్రంథాలయాల స్థాపనకు తోడ్పాటు అందించినట్లు తెలిపారు. రెండు లక్షల పుస్తకాలతో కొలువుదీరిన తన గ్రంథాలయానికి నిత్యం సుదూర ప్రాంతాల నుంచి పరిశోధక విద్యార్థులు వస్తుంటారని వివరించారు. వారిలో 11 మంది పీహెచ్‌డీ డాక్టరేట్లు పొందారని తెలిపారు. గద్దర్, రవ్వా శ్రీహరిలతో తనకున్న అనుబంధాన్ని కూరెళ్ల గుర్తుచేశారు. ఆచార్య రవ్వా శ్రీహరి సాహిత్య, సాంస్కృతిక వేదికను ప్రారంభించిన ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ పుస్తకపఠనం సంస్కృతిగా మారాలని ఆకాంక్షించారు. అనేక పుస్తకాలు ఒకచోట లభ్యం అవ్వడంతో పాటు పుస్తకాభిమానులంతా కలుసుకోడానికి ఇదొక మంచి వేదిక అని అన్నారు. కొందరు వ్యక్తిగత చొరవతో గ్రామాల్లో గ్రంథాలయాలు నెలకొల్పి, తద్వారా పుస్తక పఠనాన్ని ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. ప్రభుత్వ గ్రంథాలయాల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలిపారు. గ్రంథాలయాల్లో 30 ఏళ్లుగా నియామకాలు లేవని, పదేళ్లుగా పుస్తకాల కొనుగోళ్లు ఆగిపోయాయని విచారం వ్యక్తంచేశారు. కొత్త ప్రభుత్వం గ్రంథాలయాలను పటిష్ట పరచాలని కె. శ్రీనివాస్ కోరారు. సభాధ్యక్షత వహించిన బుక్ ఫెయిర్ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలోనూ పుస్తక పాఠకులు తగ్గడంలేదనడానికి కోల్‌కతా బుక్ ఫెయిర్‌కు లభించిన ఆదరణ నిదర్శనం అన్నారు. గద్దర్ పేరుతో జానపద విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బుక్ ఫెయిర్ వేదికగా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. గద్దర్ కుమార్తె వెన్నెల మాట్లాడుతూ ఆపరేషన్ థియేటర్‌కు వెళ్లే ముందు కూడా గద్దర్ పుస్తకం చదివారని తెలిపారు. ఎన్ని పనులున్నా, రోజుకు ఒక గంటైనా పుస్తక పఠనానికి కేటాయించే వారని, ఆయన్ను చూసి తమ కుటుంబ సభ్యులు పుస్తక పఠనాన్ని అలవర్చుకున్నట్లు వెన్నెల తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆర్. శ్రీనివాస్, వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్ రెడ్డి, సుధా భాస్కర్, కవి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉచితం సముచితం కాదంటూ..

పుస్తక మహోత్సవాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ అమర వీరుల స్మారక స్తూపంతో పాటు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, గద్దర్ ఫౌండేషన్, నవ తెలంగాణ, తెలుగు వికీపీడియా, అక్షరయాన్ స్టాళ్లను ఆవిష్కరించారు. ఏడాదికి ఒకసారి కాదు, రెండు సార్లు పుస్తక ప్రదర్శన నిర్వహించడానికి తమ ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. బుక్ ఫెయిర్ నిర్వాహకులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ప్రచురణలను ఆ శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మంత్రికి బహూకరిస్తుండగా, పుస్తకాలు ఉచితంగా తీసుకోవడం సముచితం కాదంటూ వెల చెల్లించారు. మరొక స్టాల్‌లోనూ అలిశెట్టి ప్రభాకర్ కవిత్వం, గోల్కొండ చరిత్ర, గద్దర్ సాహిత్యాన్ని మంత్రి కొనుగోలు చేశారు.

### బుక్‌ఫెయిర్‌లో నేటి కార్యక్రమాలు

- **మధ్యాహ్నం 2గంటలకు :** బాల వికాస్ కార్యక్రమాల ప్రారంభం
- **సాయంత్రం 5.30 గంటలకు :** పాలపిట్ట బుక్స్ ఆధ్వర్యంలో గులాబీల మల్లారెడ్డి రచనల ఆవిష్కరణ
- **సాయంత్రం- 6 గంటలకు :** గద్దరన్న యాదిలో
- 8 గంటలకు జానపద కళారూపాల ప్రదర్శన

### బుక్ ఫెయిర్ సందర్శన వేళలు

- మధ్యాహ్నం 1 నుంచి రాత్రి 9 గంటల వరకు

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

- లెల్లె సురేష్ దర్శకత్వంలో గద్దర్ జీవితం ఆధారంగా స్వప్నమైన నిజం నృత్య రూపకాన్ని చిందు ఆర్గనైజేషన్ కళాకారిణిలు ప్రదర్శించారు.
- భూపతి వెంకటేశ్వర్లు దర్శకత్వంలో 'మన చరిత్ర' నాటకాన్ని ముషీరాబాద్‌కు చెందిన చిన్నారులు ప్రదర్శించారు. తమదైన అభినయంతో చిన్నారులు సభికులను ఆకట్టుకున్నారు. ప్రదర్శన

## పీవీకి భారతరత్న.. మురిసిన సాహితీలోకం

**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి):** భారతరత్నకు ఎంపికైన పాములపర్తి వెంకట నరసింహారావుకు హైదరాబాద్‌తో ప్రత్యేక అనుబంధం ఉంది. ఉమ్మడి కరీంనగర్‌లోని వంగర గ్రామంలో పుట్టిన ఆయన వృత్తి, రాజకీయ వ్యవహారాల నేపథ్యంలో నగరంలో చాలాకాలం నివసించారు. దేశ అత్యున్నత పురస్కారం వరించిన వేళ భాగ్యనగరంలో ఆయన జ్ఞాపకాలు స్మరించుకుంటే.. తొలినాళ్లలో పీవీ నరసింహారావు ప్రముఖ న్యాయవాది బూర్గుల రామకృష్ణారావు (తర్వాత హైదరాబాద్ ముఖ్యమంత్రి) వద్ద కొంతకాలం జూనియర్‌గా ప్రాక్టీసు చేశారు. 1940-50 మధ్యకాలంలో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్, భారతీయ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలు సుల్తాన్‌బజార్‌లో ఉండేవి. అప్పట్లో రాజకీయ సమావేశాలకు ఆ ప్రాంతమే అడ్డా. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పీవీ స్వామి రామానంద తీర్థ అనుయాయిగా తనవంతు పాత్ర పోషించారు. గురువు పేరుతో బేగంపేటలో ట్రస్ట్‌ను నెలకొల్పారు. తద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక విద్య లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

నారాయణగూడలోని ప్రముఖ సాహితీ పరిశోధకుడు పల్లా దుర్గయ్య (ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎం.ఏ. తెలుగు పట్టా పొందిన తొలివ్యక్తి) ఇంటి ఆవరణం సాహితీ సమావేశాలకు కేరాఫ్. ఆ ఇంటి చుట్టుపక్క గదుల్లో ప్రముఖ సాహితీ దిగ్గజాలు బిరుదురాజు రామరాజు, దాశరథి కృష్ణమాచార్య తదితరులు అద్దెకుండేవారు. అక్కడే వారంతా కలిసి వారానికొకసారి సాహితీ సమావేశాలు నిర్వహించేవారు. ఆ చర్చలకు వట్టికోట, సినారె, కాళోజీతోపాటు పీవీ నరసింహారావు తరచుగా హాజరయ్యేవారని పలు రచనల ద్వారా తెలుస్తోంది.

### భాషా నిలయంలో..

ప్రజాకవి కాళోజీతో పీవీ నరసింహారావుకు స్నేహబంధం ప్రత్యేకమైంది. శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం వేదికగా ఆనాటి రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్న పీవీ.. కాళోజీ షష్టిపూర్తి మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై, కార్యక్రమాన్ని నిర్వహించిన తీరే ఇరువురి మైత్రీబంధానికి ఉదాహరణ. ఆయన దేశానికి నేతైనా తన చిన్ననాటి మిత్రుడు కాళోజీ చేత మాత్రం 'ఏరా' అని పిలిపించుకోగలిగిన గొప్ప స్నేహితుడు పీవీ అని "మన భారత ప్రధాని" రచన ద్వారా అవగతమవుతోంది.

## కక్షతో హత్య..

(5వ పేజీ తరువాయి)

అతడి స్నేహితుడు వినోద్‌కుమార్ వస్తుంటారు. ఆ మహిళ కుమార్తెతో వినోద్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. రామన్న కూడా ఆమెపై మనసు పడ్డాడు. ఈ విషయం వినోద్‌కు తెలిసింది. రామన్న తీరుపై వినోద్ నొచ్చుకుని విషయాన్ని మణికంఠకు చెప్పాడు. ఇదే అదునుగా ఇద్దరూ కలిసి రామన్న చంపాలనుకున్నారు. రౌడీషీటర్ కైసర్‌తో హత్యకు ఒప్పందం కుదుర్చుకున్నారు. పథకం ప్రకారం.. మహిళ కుమార్తెతో రామన్నకు ఫోన్ చేయించి లక్ష్మీనర్సింహనగర్‌కు పిలిపించారు. అక్కడకు మణికంఠ, వినోద్ తదితరులు వచ్చి కత్తులతో రామన్నపై దాడి చేశారు. అతడి మర్మాంగాలను కోసి దారుణంగా హత్య చేశారు. స్నేహితుడైన ఫిరోజ్‌కు వినోద్ వీడియో కాల్‌లో చూపించాడు. అనంతరం కార్లలో పారిపోయారు. ఓ బార్ వద్ద పార్టీ చేసుకున్నారు. బాణాసంచా కాల్చారు. హత్య గురించి సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు తగిన ఆధారాలతో మణికంఠ, వినోద్, కైసర్, అతడి కావలి శివకుమార్, కప్పల నిఖిల్, తున్న కుమార్‌తోపాటు మహిళ, ఆమె కుమార్తెను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## 6 నుంచి 11 వరకు కీసర బ్రహ్మోత్సవాలు

**కీసర, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి):** మహాశివరాత్రి సందర్భంగా మార్చి 6 నుంచి 11 వరకు కీసరగుట్టలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ గౌతమ్ చెప్పారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో కలెక్టర్ బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. ఉత్సవాలకు వచ్చే సామాన్య భక్తులకు పెద్దపీట వేసి, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు.

## కంటోన్మెంట్ సమస్యల పరిష్కారానికి కృషి



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్‌ను కలిసిన ప్రతాప్, రాఘవరెడ్డి, యాదగిరి, తదితరులు

**బోయినపల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి):** కంటోన్మెంట్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేణుగోపాల్ పేర్కొన్నారు. కంటోన్మెంట్ ప్రాంతానికి చెందిన వేణుగోపాల్‌ను బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, ప్రముఖ పారిశ్రామికవేత్త రాఘవరెడ్డి, కంటోన్మెంట్ మైనార్టీ నాయకుడు సిరాజ్, బోయినపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దండుగుల యాదగిరిలు వేణుగోపాల్‌ను ఆయన నివాసంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కంటోన్మెంట్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.13 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అధికారి



ఏసీబీకి చిక్కిన మసూద్ అలీ

**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి):** ఏసీబీకి మరో అవినీతి చేప రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కింది. చీఫ్ ఇంజనీర్, తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ లిమిటెడ్‌లో అసిస్టెంట్ జనరల్ మేనేజర్(టెక్నికల్)గా పనిచేస్తున్న మహ్మద్ మసూద్‌అలీ రూ.13వేలు లంచం తీసుకుంటూ చిక్కారు. హిమాయత్‌నగర్, ఉర్దూ గల్లీ లేన్‌లో ఉన్న కార్యాలయంలో సాయంత్రం 4.15 గంటలకు సివిల్ కాంట్రాక్టర్ బోనాల బాబూరావు నుంచి రూ.13 వేలు లంచం తీసుకుంటున్న సమయంలో వల వేసిన అధికారులు పట్టుకున్నారు. అతడిని అదుపులోకి తీసుకోవడంతోపాటు అతడి నుంచి ఆధారాలతో సహా లంచం డబ్బును స్వాధీనం చేసుకున్నారు. కాంట్రాక్టర్‌కు సంబంధించిన రూ.16లక్షల పెండింగ్ బిల్ క్లియర్ చేయడంతో పాటు అతడు కాంట్రాక్ట్ నిమిత్తం డిపాజిట్ చేసిన రూ. 1.19 లక్షలు డ్రాయింగ్ సెక్షన్ నుంచి ఇప్పించేందుకు అధికారి డబ్బులు డిమాండ్ చేశాడు. లంచం ఇవ్వడం ఇష్టం లేని కాంట్రాక్టర్ ఏసీబీని ఆశ్రయించడంతో అధికారి చిక్కాడు. నిందితుడిని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు.

## ఆలయాల్లో అమావాస్య అన్నదానం



జయనగర్‌కాలనీ నల్లపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, తదితరులు



పోచమ్మ ఆలయం వద్ద అన్నదానం చేస్తున్న జంపన ప్రతాప్, తదితరులు

**తిరుమలగిరి/బోయినపల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి):** అమావాస్య సందర్భంగా లాల్‌బజార్ శ్రీ మహంకాళి ఆలయం అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి శుక్రవారం ఘనంగా పూజలు జరిగాయి. కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో వార్డు-7 బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు యశ్వంత్ కుమార్ సహకారంతో అన్నదానం చేశారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు ప్యారసాని గౌరీశంకర్, బోర్డు మాజీ సభ్యురాలు ప్యారసాని భాగ్యశ్రీ, పాండురంగన్, రాజారెడ్డి, ఉమేష్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, అనురాధ రెడ్డి, పద్మ, సునీతరావు, సోని, గీత, లావణ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు. బోయినపల్లివాసులు బాపూజీనగర్ నల్లపోచమ్మ ఆలయం, జయనగర్‌కాలనీలోని నల్లపోచమ్మ ఆలయం, చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయాలతోపాటు పలు ఆలయాల్లో శుక్రవారం అన్నదానం చేశారు. బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జక్కుల మహేశ్వర్‌రెడ్డి, గౌడ సంఘం ప్రతినిధులు అనిల్‌గౌడ్, టింకుగౌడ్, శశి, రవి పాల్గొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన



గృహలక్ష్మి దరఖాస్తులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శైలజ

**బౌద్ధనగర్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా గృహలక్ష్మి దరఖాస్తులను బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ శుక్రవారం పరిశీలించారు. బౌద్ధనగర్ జీహెచ్ఎంసీ కమ్యూనిటీహాల్, అంబర్‌నగర్ బాల్వాడి స్కూల్, లలితనగర్ కమ్యూనిటీహాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతీ ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రెండువందల యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందజేస్తుందని, ఇందుకు కావాల్సిన ఆధార్‌కార్డు, కరెంట్ బిల్లు, తెల్లరేషన్‌కార్డు జీరాక్స్, అభయహస్తం రసీదును కమ్యూనిటీహాల్లో ఉన్న విద్యుత్‌శాఖ సిబ్బందికి అందజేయాలని సూచించారు.



విలేకరులతో మాట్లాడుతున్న జయప్రకాశ్

## క్రిశాంక్ నోరు అదుపులో పెట్టుకో

**తిరుమలగిరి ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి):** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుపై బీఆర్ఎస్ నాయకుడు క్రిశాంక్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తాను ఖండిస్తున్నానని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జయప్రకాష్ అన్నారు. కంటోన్మెంట్ 8వ వార్డు డౌటన్‌బజార్‌లోని తన కార్యాలయంలో జయప్రకాష్ శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. క్రిశాంక్‌కు రాజకీయ పరిజ్ఞానం లేదన్నారు. ఇకముందు క్రిశాంక్ తన స్థాయిని మించి మైనంపల్లినిగాని, కాంగ్రెస్ పార్టీని నాయకులనుగాని, మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డినిగాని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కేవలం కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుల మెప్పు పొందేందుకు ఇలాంటి విమర్శలు చేస్తున్నారని, బీఆర్ఎస్‌కు భవిష్యత్ లేదని చెప్పారు. సమావేశంలో సుభాష్‌రెడ్డి, మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులపై వేధింపులను ఆపాలి



వినతిపత్రం అందజేస్తున్న కల్పన, తదితరులు

**చిలకలగూడ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి):** జంటనగరాల్లో వీధి వ్యాపారులపై జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసుల వేధింపులు ఆపాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రజాభవన్‌లోని ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. చిలకలగూడ జీహెచ్ఎంసీ మైదానం వద్ద 30 సంవత్సరాలుగా రోడ్డుకిరువైపులా చిరువ్యాపారులు కూరగాయలు, పండ్లు, పంక్చర్ దుకాణాలు పెట్టుకుని వ్యాపారాలు సాగిస్తూ జీవితం గడుపుతున్నారని, నెల, రెండు నెలలకోసారి జీహెచ్ఎంసీ అధికారులు వచ్చి దుకాణాలు ధ్వంసం చేస్తున్నారని ట్రాఫిక్ పోలీసులు తోపుడు బండ్లను లాక్కెళ్తున్నారని ఆరోపించారు. ట్రాఫిక్ పోలీసులు చలాన్లతో వేధిస్తున్నారని వేధింపులు ఆపి గుర్తింపు కార్డులు అందజేయాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో నాయకులు పి.శంకర్, కవిత, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

## ఎన్ఐఏ దాడులపై సీఎం స్పందించాలి

- పౌర హక్కులు, ప్రజాసంఘాల నేతలు

**నల్లకుంట, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి):** రాష్ట్రంలో మళ్లీ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) దాడులు పుంజుకుంటున్నాయని, ప్రశ్నించే గొంతుకలైన కళాకారులు, రచయితలపై విచారణ పేరుతో ఇళ్లలో సోదాలు నిర్వహించడం దారుణమని, ఇటీవలి ఘటనలపై సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించాలని ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేశారు. హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. ఇటీవల వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్, నార్ల రవిల ఇళ్లపై ఎన్ఐఏ దాడులు చేయడం, కార్యాలయానికి రావాలని హుకుం జారీ చేయడం అన్యాయమన్నారు. ఎన్. వేణుగోపాల్ మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తానని రేవంత్ అన్నారని కానీ ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. వెంటనే అక్రమ కేసులను ఎత్తివేయాలని, ఉపా చట్టాన్ని రద్దు చేయాలని, తెలంగాణ పబ్లిక్ సెక్యూరిటీ చట్టాన్ని తొలగించాలని, ఎన్ఐఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్ గడ్డం, ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు, నగర అధ్యక్షుడు పి.ఎం.రాజు, ఎన్.వేణుగోపాల్, నార్ల రవి, నాయకుడు విష్ణు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత ధర్నాను అడ్డుకుంటాం

- తెలంగాణ ఉద్యమకారులు

**బర్కత్‌పుర, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి):** అసెంబ్లీ ప్రాంగణంలో పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ నెల 12న చేపట్టిన ధర్నాను అడ్డుకుంటామని తెలంగాణ ఉద్యమకారులు హెచ్చరించారు. కేసీఆర్ ప్రభుత్వం గతంలో ధర్నాచౌక్‌ను ఎందుకు నిషేధించిందో బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు పూలేను విస్మరించి అధికారం కోల్పోయిన తర్వాత ధర్నాలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించడమేనని వారు ఎద్దేవా చేశారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ సమాఖ్య కన్వీనర్ కరుణాకర్ దేశాయి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ కన్వీనర్ రామగిరిప్రకాష్ మాట్లాడారు. పూలే గురించి మాట్లాడే నైతిక హక్కు ఆమెకు లేదన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడిస్తామని వారు హెచ్చరించారు. ఉద్యమకారులు శ్రీనివాస్ బండారి, గొల్లపల్లి నాగరాజు, సర్దార్ వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### దయాహృదయం



నాచారానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తిని ఆదుకునేందుకు సెవెన్ రేస్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ సారా ముందుకు వచ్చారు. టీ కొట్టులో కావల్సిన స్టౌ, గిన్నెలు, టీ పౌడర్ వంటి వస్తువులను ఉచితంగా అందజేశారు

- అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి



స్వతంత్ర సీసీయూఎస్ డైరెక్టర్ మహేష్ దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ శంకర్‌రావు సమక్షంలో యూనియన్‌లో చేరారు. కార్యక్రమంలో యూనియన్ జోనల్ వర్కింగ్ అధ్యక్షుడు మురళీధర్, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ ఉదయ్ భాస్కర్, హైదరాబాద్ డివిజన్ అధ్యక్షుడు వరప్రసాద్, కార్యదర్శి కృష్ణ, సికింద్రాబాద్ జోన్ అధ్యక్షుడు ఖాజాబాబా, అసిస్టెంట్ డివిజనల్ సెక్రటరీ చిలుకు స్వామి, కోశాధికారి నర్సింహారెడ్డి, కార్యదర్శి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

- అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి



రైల్వే డీఆర్ఎంను కలిసిన రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు

## ఖాజీపేట్ డీజిల్ షెడ్డుకు జాతీయ అవార్డు

**సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి):** తెలంగాణలోని ఖాజీపేట్‌లో డీజిల్ షెడ్డుకు జాతీయ ఉత్తమ అవార్డు రావడం గర్వంగా ఉందని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం రైల్వే డీఆర్ఎం భరతేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. జోన్‌కు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో యూనియన్ డివిజన్ అధ్యక్షుడు ఖాజాబాబా, అసిస్టెంట్ డివిజనల్ కార్యదర్శి చిలుకు స్వామి, సీనియర్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## పీవీ నర్సింహారావుకు భారతరత్న హర్షణీయం

**తార్నాక, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి):** ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ నర్సింహారావుకు కేంద్రం భారతరత్న అవార్డును ప్రకటించడంపై బీజేపీ ధార్మిక పరిషత్ రాష్ట్ర కన్వీనర్ సూర్యప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం తార్నాకలో విలేకరులతో మాట్లాడారు. తెలుగు జాతి ముద్దుబిడ్డగా ఆయన దేశానికి చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు.

## మార్చి 2న నిమ్స్ పారామెడికల్ కమిటీ ఎన్నిక

**సనత్‌నగర్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి):** నిమ్స్ పారామెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిమ్స్ ప్రధాన కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించినట్లు ప్రెసిడెంట్ శాంతకుమారి తెలిపారు. రెండేళ్ల వ్యవధి ఉన్న సభ్యుల ఎన్నిక మార్చి 2న నిర్వహించనున్నట్లు సమావేశంలో తీర్మానం చేశారు. సమావేశంలో ఆదాయం, వ్యయాలపై నివేదిక సమర్పించారు. అంతేకాకుండా కాంట్రాక్ట్ ఉద్యోగాల్లో రిజర్వేషన్, కొత్త సభ్యుల ఎన్నిక, నియామకం, సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సభ్యులతో చర్చించామన్నారు. సమావేశంలో జాయింట్ సెక్రటరీలు శేఖర్, విజయలక్ష్మి, నిర్మల, జ్యోతి పాల్గొన్నారు.

## సైలెన్సర్‌ను మార్చి బుల్లెట్ నడిపితే చర్యలు

**మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి):** బుల్లెట్ వాహనాలను మాడిఫై సైలెన్సర్లతో నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని మారేడ్‌పల్లి ట్రాఫిక్ ఎస్ఐ రాంచందర్ నాయక్ హెచ్చరించారు. బాలంరాయి చౌరస్తాలో రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ కంపెనీ జారీ చేసిన సైలెన్సర్లను ఉపయోగించకుండా మాడిఫై సైలెన్సర్లతో నడుపుతున్న వాహనాలకు చలాన్లు విధించినట్లు ఆయన పేర్కొన్నారు.

## 'వాలెంటెన్స్ డేను అడ్డుకుంటాం'

**బర్కత్‌పుర, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి):** విదేశీ సంస్కృతి పేరుతో నకిలీ ప్రేమను ప్రోత్సహించే ఫిబ్రవరి 14 వాలెంటైన్స్ డేను అడ్డుకుంటామని పలు హిందూ సంస్థలు హెచ్చరించాయి. పార్కులు, హోటల్స్, విహార స్థలాల్లో సంచరించే కల్తీ ప్రేమికులకు బుద్ధి చెబుతామన్నాయి. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వీహెచ్‌పీ రాష్ట్రకార్యదర్శి పండరినాథ్, ప్రచార ప్రముఖ్ పి.బాలస్వామి, భజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు మాట్లాడారు. భారతీయ సంస్కృతిని కాపాడుకోవడానికి యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ శక్తులు విదేశీ శక్తులతో కుమ్మక్కై వాలెంటైన్స్ డేను ప్రమోట్ చేస్తున్నాయని ఆరోపించారు. కల్తీ ప్రేమను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఫిబ్రవరి 14న పుల్వామా అమరజవాన్లకు నివాళులర్పించడమే నిజమైన ప్రేమ అని వారన్నారు. ప్రేమికుల రోజును విడనాడి అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తూ వీరజవాన్లకు నివాళులర్పించాలని కోరారు. ప్రేమికుల దినోత్సవాన్ని నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వాలెంటైన్స్ డేను వ్యతిరేకిస్తూ ముద్రించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. నాయకులు వెంకట్, అఖిల్, రాహుల్, చైతన్య, ధీరజ్, సుమన్, నందకిషోర్ తదతరులు పాల్గొన్నారు.

## విరిగిన చెట్టుకొమ్మ.. తప్పిన ప్రమాదం

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి):** పెద్ద చెట్టుకొమ్మ శుక్రవారం మధ్యాహ్నం విరిగి పడింది. చిక్కడపల్లి స్ట్రీట్‌నెంబర్.3లో చెట్టుకొమ్మ విరిగి కారుపై పడడంతో వాహనం స్వల్పంగా ధ్వంసమైంది. ఆ సమయంలో అటువైపు వెళ్తున్న మహిళ, ముగ్గురు పిల్లలు తృటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు. పాదచారుడికి స్వల్ప గాయమైంది. కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ జీహెచ్ఎంసీ డీఆర్ఎఫ్ ఈవీడీఎం సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో చెట్టుకొమ్మను తొలగించారు.

## కారు ఢీకొని చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

**బోయినపల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి):** ట్రక్కు నుంచి కారు దింపుతుండగా ప్రమాదవశాత్తు ఢీకొనడంతో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. బోయిన్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోయిన్‌పల్లి నందమూరినగర్ వద్ద గల టాటా కారు షోరూం సమీపంలో ట్రక్కు నుంచి కార్లను బుధవారం అన్‌లోడ్ చేస్తున్నారు. దీంతో ఓ కారును బయటకు తీసే క్రమంలో అదుపుతప్పి వెనకభాగంలో ఉన్న చెట్టుతోపాటు అటు నుంచి వెళ్తున్న స్థానికుడు మహేష్(42)ను ఢీ కొట్టింది. దీంతో మహేష్‌కు తీవ్ర గాయాలు కాగా స్పృహ కోల్పోయాడు. వెంటనే గమనించిన స్థానికులు బోయిన్‌పల్లి పోలీసులతో పాటు 108కు సమాచారం ఇచ్చారు. గాయాలపాలైన మహేష్‌ను ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మహేష్ గురువారం రాత్రి మృతిచెందినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించి దర్యాప్తు చేస్తున్నారు.

కాగా, షోరూమ్ నిర్వాహకులు మృతుడి కుటుంబానికి రూ.5 లక్షల నష్టపరిహారం ఇస్తామని ప్రకటించినట్లు తెలిసింది.



మహేష్ మృతికి కారణమైన కారు